క్లుప్తంగా

ప్రజా ఆరోగ్య రక్షణే ప్రభుత్వ ధ్యేయం


మందులు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ గఫార్, వైస్ చైర్మన్ పులి శాంతి

కనిగిరి రూరల్: ప్రజారోగ్య రక్షణే ప్రభుత్వ ధ్యేయమని మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ పేర్కొన్నారు. పట్టణంలోని 11వ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ గఫార్ మాట్లాడుతూ.. జగనన్న ఆరోగ్య సురక్ష పేద వర్గాలకు వరం లాంటిదన్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే సీఎం వైఎస్ జగన్ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, రమేష్, సచివాలయ అధికారులు, వైద్య సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు. వైద్య శిబిరంలో రోగులకు పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు, కళ్ల జోళ్లు పంపిణీ చేశారు.

వైఎస్సార్ ఆసరా నిధులు రూ 2.54 కోట్లు విడుదల

హనుమంతునిపాడు: మండలంలోని డ్వాక్రా అక్కచెల్లెమ్మల బ్యాంకు ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం నాలుగో విడత వైఎస్సార్ ఆసరా కింద రూ.2.54 కోట్లు జమ చేయడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో 419 పొదుపు సంఘాలకు ఇప్పటి వరకు నాలుగు విడతలుగా రూ.10.18 కోట్లు అందినట్లు వెలుగు ఏపీఎం వెల్లడించారు. మొదటి విడతగా 4190 మందికి రూ.2.52 కోట్లు, రెండో విడతలో రూ.2.61 కోట్లు, మూడో విడతలో రూ.2.54 కోట్లు, నాలుగో విడతలో 4205 మందికి రూ.2.54 కోట్లు అందించారని వివరించారు.

7 మద్యం సీసాలు స్వాధీనం

మర్రిపూడి: మండలంలో చిలంకూరు గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న మాకినేని మల్లికార్జునరావును అరెస్టు చేసినట్లు స్థానిక ఎస్సై శివబసవరాజు తెలిపారు. బుధవారం తమ సిబ్బందితో కలిసి ఆకస్మిక దాడి చేసి, నిందితుడి నుంచి 7 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బాల్యవివాహాలు నిర్వహిస్తే కఠిన చర్యలు


ర్యాలీ నిర్వహిస్తున్న ఎంపీడీవో, ఐసీడీఎస్, ఎస్‌జీవో, విద్యార్థులు

పామూరు: బాల్య వివాహాలు చేయడం నేరమని ఎంపీడీఓ ఊట్ల శ్రీనివాసులు, కేజీబీవీ ఎస్‌వో కటకం సజన హెచ్చరించారు. జాతీయ బాలికా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా బుధవారం స్థానిక కేజీబీవీతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో ఐసీడీఎస్, స్వయంకృషి స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో ప్రధాన వీధుల్లో ఆడపిల్లలను చదివిద్దాం, ఆడపిల్లలను రక్షిద్దాం అనే నినాదాలతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గోళ్ల పద్మజ, స్వయంకృషి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు నాయబ్‌రసూల్, మండ్లా శైలజ, కేజీబీవీ ఏవో వాణి, జయలక్ష్మి, రామసుబ్బులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్టీయూ మండల కమిటీ ఎన్నిక ఏకగ్రీవం

జరుగుమల్లి: ఎస్టీయూ మండల కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా జాజుల శ్రీనివాసులు, బడితల శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి పనపాకల శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. మండలంలోని చింతలపాలెం పాఠశాలలో బుధవారం ప్రత్యేక సమావేశం, ఎన్నిక నిర్వహించారు. సంఘ ఆర్థిక కార్యదర్శిగా ఎంవీ వసంతరావు, ఉపాధ్యక్షుడిగా జీ.ఆనందరావు, అదనపు కార్యదర్శిగా రావినూతల ఏసోబు, మహిళా కార్యదర్శిగా వినుకొండ విజయలక్ష్మి, జిల్లా కౌన్సిలర్‌గా దాసరి శ్రీనివాసులు, జీ.మధుసూధనరావు, నర్రా కోటేశ్వరరావు ఎంపికయ్యారు. వీరిని పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

‘దద్దాల’కు ఘన స్వాగతం


నారాయణ యాదవ్‌కు గజమాలతో సన్మానం



దద్దాల నారాయణకు ఘన స్వాగతం పలుకుతున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు, అభిమానులు

- కనిగిరిలో అడుగడుగునా జన నీరాజనం
- యువత ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ
- చెక్ పోస్టు వద్ద గజమాలతో దద్దాల నారాయణకుకు సన్మానం

కనిగిరి రూరల్: వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జిగా నియమితులై తొలిసారి బుధవారం కనిగిరికి వచ్చిన డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్‌కు ఆ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. జై జగన్.. జై వాసన్న.. జై దద్దాల నారాయణ నినాదాలతో కనిగిరి పురవీధులు మార్మోగాయి. నందనమారెళ్ల వద్ద యువకులు భారీ బైక్ ర్యాలీతో స్వాగతం పలికారు. టకారి పాలెం, దేవాంగనగర్, చెక్ పోస్టు వద్ద మహిళలు హారతులిచ్చారు. చెక్ పోస్టు వద్ద భారీ గజమాలతో దద్దాల నారాయణను పార్టీ శ్రేణులు సన్మానించారు. నియోజకవర్గంలోని ఆరు మండలాలతోపాటు, పట్టణంలోని వివిధ వార్డుల నుంచి పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, అభిమానులు రెట్టించిన ఉత్సాహంతో ర్యాలీలో పాల్గొన్నారు. తొలుత దద్దాల నారాయణ నందనమారెళ్ల వద్ద గల బాలకోటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం చెక్ పోస్టు వద్ద గల వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. తదనంతరం ఒంగోలు బస్టాండ్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి, బొడ్డు చావిడి వద్ద గల పొట్టి శ్రీరాములు విగ్రహానికి, పోలీస్ స్టేషన్ ఆవరణలో గాంధిజీ, బాబూ జగ్జీవన్ రావు విగ్రహాలకు, ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్ వద్ద గల పూలే, కబీర్ దాస్, గుర్రం జాషువా, ఏకలవ్యుని విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ర్యాలీ అగ్రభాగంలో ప్రచార వాహనంపై పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్‌తో పాటు పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి, జెడ్పీటీసీలు మడతల కస్తూరిరెడ్డి, గుంటక తిరుపతిరెడ్డి, మేకల శ్రీనివాసుల యాదవ్, ఎంపీపీ అత్యాల జషన్య, వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్ధన్ రెడ్డి, ఆర్ మాణిక్యరావు, సూరసాని మోహన్‌రెడ్డి, ఓకేరెడ్డి, కటికల వెంకట రత్నం, వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, మూలే గోపాల్‌రెడ్డి, దాదిరెడ్డి మాలకొండారెడ్డి తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు దేవకి రాజీవ్, దేవరాజ్, శ్రీ రాం సతీష్, పులి శ్రీను, దాసరిమురళీ, పెన్నా ఏడుకొండలు, ఖాశింసా, షఫీ, ఎస్కే ఖాజా, చింతం శ్రీను, చొప్పరపు తిరుపతయ్య, అబ్రహం లింకన్, సిద్దారెడ్డి, పార్టీ వివిధ విభాగాల నేతలు శ్రీ హరిరెడ్డి, మీరావలి, డాక్టర్ రసూల్, నాగూర్‌వలి, మార్తాల వెంకటేశ్వరరెడ్డి, పిల్లి లక్ష్మీ నారాయణరెడ్డి, యక్కంటి శ్రీను, మాలీ యాదవ్, కిషోర్, శిగా కృష్ణారావు, రమేష్‌రెడ్డి, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్పొరేషన్ల డైరెక్టర్లు పాల్గొన్నారు.

ఆలయాలు, మందిరాల్లో ప్రత్యేక పూజలు

కనిగిరి రూరల్: వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జిగా నియమితులైన డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ తొలిసారిగా కనిగిరికి వచ్చిన సందర్భంగా బుధవారం పలు చోట్ల ప్రార్థనలు చేశారు. తొలుత నందనమారెళ్లలోని బాలకోటేశ్వర స్వామి దేవస్థానంలో కుటుంబ సభ్యులతో కలిసి పూజలు చేశారు. అనంతరం పట్టణంలోని రామాలయంలో, కనిగిరి దుర్గం బాప్టిస్ట్ చర్చిలో, ఒంగోలు బస్టాండ్‌లోని పెద్ద దర్గా(హాజరత్ పాశ్చాహుస్సేని దర్గా) దద్దాల నారాయణ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయా కమిటీల నాయకులు దద్దాల నారాయణను ఘనంగా సన్మానించారు. తొలుత వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ స్థానిక మున్సిపల్ ఆఫీసుకు వెళ్లి కమిషనర్ డీవీఎస్ నారాయణరావుతో పలు అంశాలపై చర్చించారు. ఆయన వెంట పార్టీ నాయకులు ఉన్నారు.


వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దద్దాల నారాయణయాదవ్


ఆలయంలో కుటుంబ సభ్యులతో కలిసి పూజలు


హారతులిచ్చేందుకు సిద్ధంగా ఉన్న మహిళలు

ఫిట్ ఆంధ్రప్రదేశ్ జగనన్న లక్ష్యం

- మంత్రి ఆదిమూలపు సురేష్


సింగరాయకొండలో క్రీడాజ్యోతి వెలిగిస్తున్న మంత్రి సురేష్

సింగరాయకొండ: క్రీడలతో యువతలో క్రమశిక్షణ, పోటీతత్వం, క్రీడాస్ఫూర్తి అలవడుతాయని.. ఇదే ఆడుదాం-ఆంధ్ర క్రీడల ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం ఆడుదాం- ఆంధ్ర నియోజకవర్గ స్థాయి క్రీడల పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పోటీల సందర్భంగా క్రీడాకారులకు నాణ్యమైన క్రీడా సామగ్రి అందజేసినట్లు మంత్రి పేర్కొన్నారు. అంతేకాక అత్యుత్తమ ప్రతిభ కనబరచిన క్రీడాకారులకు లక్షలాది రూపాయల నగదు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. క్రీడాపోటీల నిర్వహణకు తన వంతు ఆర్థిక సహకారం అందిస్తానని మంత్రి ప్రకటించారు. ముందుగా జాతీయ పతాకం, క్రీడల పతాకాన్ని మంత్రి సురేష్ ఎగురవేశారు. క్రీడాజ్యోతిని వెలిగించి క్రీడాకారుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. సర్పంచ్ డాక్టర్ శివరామిరెడ్డి, వైఎస్సార్ సీపీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్ రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి యన్నాబత్తిన చిన్నా, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి శీలం రాము, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ యనమల మాధవి, ఆటల పోటీల నియోజకవర్గ ఇన్‌చార్జి, డిప్యూటీ కలెక్టర్ బి.నారదముని, జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ కె.వనజ, ఎంపీడీఓలు షేక్ జమీఉల్లా, ఎంవీ రమణమూర్తి, జలజాక్షి, తహసీల్దార్ సీహెచ్ ఉష, ఎంఈఓ బి.శివన్నారాయణ, పి.రామారావు, ఆవుల శ్రీనివాసరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ రాపూరి ప్రభావతి, సోమిశెట్టి సురేష్, చుక్కా కిరణ్‌కుమార్, హనుమంతరావు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కనిగిరిలో ఉత్సాహంగా క్రీడాపోటీలు

కనిగిరి రూరల్: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఆడుదాం ఆంధ్ర నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలను బుధవారం మున్సిపల్ చైర్మన్ గఫార్ ప్రారంభించారు. కార్యక్రమంలో కమిషనర్ డీవీఎస్ నారాయణరావు, ఎంపీడీఓ జేవీబీ మల్లికార్జునరావు, ఎంఈఓ జీ సంజీవి, హెచ్‌ఎంలు, పీడీలు పాల్గొన్నారు. నియోజకవర్గ స్థాయి పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో సాగాయి. మొత్తం 5 క్రీడల్లో పది మ్యాచ్‌లు పురుషుల విభాగంలో నిర్వహించారు. కనిగిరి వర్సస్ సీఎస్‌పురం మధ్య క్రికెట్ మ్యాచ్‌లో సీఎస్‌పురం జట్టు విజయం సాధించింది. మహిళా ఖోఖో విభాగంలో వెలిగండ్లపై కనిగిరి జట్టు విజయం సాధించగా, షటిల్ బ్యాడ్మింటన్‌లో సీఎస్‌పురంపై హెచ్‌ఎంపాడు జట్టు, వాలీబాల్‌లో పామూరు జట్టుపై హెచ్‌ఎంపాడు జట్టు విజయం సాధించినట్లు నియోజకవర్గ కో ఆర్డినేటర్ బి.కాశీవిశ్వనాథరెడ్డి వెల్లడించారు.


కనిగిరిలో క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న చైర్మన్ గఫార్, కాశీవిశ్వనాథ్‌రెడ్డి


కనిగిరిలి : కబడ్డీలో హోరాహోరీగా తలపడుతున్న జట్టు

పారా కొండయ్యకు ఘన నివాళి


కొండయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసులరెడ్డి

సింగరాయకొండ: ప్రముఖ పారిశ్రామికవేత్త పారా కొండయ్య వర్ధంతి సందర్భంగా బుధవారం ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసులరెడ్డి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కొండయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. బాలినేని మాట్లాడుతూ.. విద్యాభివృద్ధికి కొండయ్య కృషి చేశారని కొనియాడారు. ముందుగా డాక్టర్ శివరామిరెడ్డి ఆస్పత్రి వద్ద మంత్రి బాలినేనికి వైఎస్సార్ సీపీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి ఘనస్వాగతం పలికి సత్కరించారు. పీడీసీసీబీ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య, పారా రమేష్, ఒంగోలు నాయకులు కఠారి శంకర్, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి శీలం రాము, ఏలూరి శంకర్, చుక్కా కిరణ్‌కుమార్, హనుమంతరావు, సుదర్శి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

‘అప్సడా’తో ఎన్నో సమస్యలు పరిష్కారం


అనంతవరంలో రైతులతో మాట్లాడుతున్న అప్సడా వైస్ చైర్మన్ వడ్డీ రఘురాం

- అప్సడా వైస్ చైర్మన్ వడ్డీ రఘురాం
- అనంతవరంలో రొయ్యల రైతులతో సమావేశం

టంగుటూరు: ఆంధ్రప్రదేశ్ ఆక్వా కల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ చట్టాన్ని(అప్సడా) ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తీసుకొచ్చాకే దీర్ఘకాలికంగా ఉన్న ఆక్వా రైతుల సమస్యలు పరిష్కారం అయ్యాయని వైస్ చైర్మన్ వడ్డీ రఘురాం పేర్కొన్నారు. బుధవారం మండలంలోని అనంతవరం గ్రామంలో రొయ్యల రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అప్సడా వైస్ చైర్మన్ వడ్డీ రఘురాం మాట్లాడుతూ.. అప్సడా చైర్మన్ అయిన సీఎం వైఎస్ జగన్ రొయ్య రైతులకు గతంలో 3 రూపాయలు ఉన్న విద్యుత్ చార్జీలను సబ్సిడీపై రూ.1.50 అందిస్తూ ఆదుకుంటున్నారన్నారు. అంతే కాకుండా రొయ్య రైతులకు నకిలీ సీడ్, ఫీడు నుంచి విముక్తి కల్పించి, నాణ్యమైన సీడ్‌ను గతం కంటే 50 శాతం తక్కువ ధరకు అందించారన్నారు. 2018లో ఆక్వా జోన్, నాన్ ఆక్వా జోన్ ఏర్పాటు చేసి మధ్యలోనే వదిలేయగా జగనన్న ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్నాక చేపట్టిన చర్యలతో రైతులకు లబ్ధి చేకూరిందన్నారు. ఆక్వా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను రఘురాం దృష్టికి తీసుకురాగా త్వరితగతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. విద్యుత్ అధికారులు నెలకు ఒకసారి ఆక్వా రైతులతో సమావేశం నిర్వహించి సమస్యలు పరిష్కరించాలని చెప్పారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా అధ్యక్షులు ఐవీఆర్ మోహనరాజు, రాష్ట్ర అధ్యక్షులు భాస్కరరాజు, జిల్లా అధ్యక్షులు దుగ్గినేని గోపినాథ్, మత్స్యశాఖ జేడీ ఆవుల చంద్రశేఖర్ రెడ్డి, విద్యుత్ శాఖ డీఈ మోహనరావు, జిల్లా రొయ్యల హేచరీస్ అధ్యక్షుడు ఏవీఎస్ రాజు, సొసైటీ డైరెక్టర్ ఉప్పలపాటి నాగరాజు, జీటీ నాయుడు, వాకాటి సుబ్బారావు, వెంకట్, సర్పంచి ఉప్పలపాటి శివరామరాజు, ఉప్పలపాటి సుబ్బరాజు, ఎంపీటీసీ కనుకుర్తి కోటేశ్వరరావు, టంగుటూరు ఆక్వా అసోషియేషన్ చైర్మన్ పత్తిపాటి మధుసూదనరావు, శారీమందిర్ వెంకటేశ్వర్లు, మత్స్యశాఖ అధికారులు, ఆక్వా రైతులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బాలికల పాఠశాల ఏర్పాటుకు స్థల పరిశీలన


బాలికల పాఠశాల కోసం ఆర్‌అండ్‌బీ స్థలాన్ని పరిశీలిస్తున్న డీవైఈవో, ఎంఈవో

పామూరు: మండల కేంద్రమైన పామూరులో బాలికల ఉన్నత పాఠశాల ఏర్పాటుకు చర్యలు చేపట్టినట్లు డీవైఈవో ఎ.చంద్రమౌళీశ్వర్ తెలిపారు. స్థానిక కనిగిరి రోడ్డులోని జిల్లా పరిషత్‌కు సంబంధించిన అదనపు భవన స్థలం, అదే విధంగా నెల్లూరు రోడ్డులోని ఆర్‌అండ్‌బీ స్థలాన్ని స్థానిక ఎంఈవో గరికపాటి కరుణకుమారితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా డీవైఈఓ మాట్లాడుతూ.. బాలికల పాఠశాల ఏర్పాటు చేస్తే ప్రాథమిక స్థాయిలో సుమారు 450 మంది, ప్రాథమికోన్నత, ఉన్నత స్థాయిలో మరో 350 మంది వరకు పామూరు, పరిసర ప్రాంతాల నుంచి వచ్చే అవకాశముందన్నారు. ముందుగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రికార్డులు, మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. 10వ తరగతి పరీక్షల్లో నూరు శాతం ఫలితాలు సాధించేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని హెచ్‌ఎంకు సూచించారు. పాఠశాలలో వసతులపై విద్యార్థులను ఆరా తీశారు. ఈ సందర్భంగా డీవైఈవోను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఎం.రామస్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు టంగుటూరులో వైఎస్సార్ సీపీ శ్రేణుల సమావేశం

టంగుటూరు: టంగుటూరులోని బేసైడ్ కన్వెన్షన్‌లో గురువారం ఉదయం 10 గంటలకు మండల వైఎస్సార్ సీపీ నాయకుల, కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు మల్లవరపు రాఘవరెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు తెలిపారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఎంపీపీ, జెడ్పీటీసీ, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

పకడ్బందీగా కులగణన సర్వే


హాజీపురంలో కులగణన సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీఓ లలిత


నాగులవరంలో సర్వేను పర్యవేక్షిస్తున్న ఎంపీడీవో

సీఎస్‌పురం(పామూరు): సచివాలయ సిబ్బంది కులగణన సర్వేను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీవో సీహెచ్.రామచంద్రరావు సూచించారు. బుధవారం మండలంలోని కొటాలపల్లి, నాగులవరం, నల్లమడుగుల, గోగులపల్లె, కోవిలంపాడు గ్రామాల్లో సర్వే తీరును పర్యవేక్షించారు.

హనుమంతునిపాడు: కులగణన సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని ఎంపీడీఓ కె.లలిత సూచించారు. బుధవారం హాజీపురం, కొత్తసీతారాంపురం, హనుమంతునిపాడు పరిధి బీసీ కాలనీలో కులగణన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. ప్రజలు సర్వేకు సహకారించాలని కోరారు. అనంతరం మంచినీటి డీప్ బోరు, డంపింగ్ యార్డును పరిశీలించారు. ఈఓఆర్డీ షేక్ షరీఫ్, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

వలేటివారిపాలెం: ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలో బుధవారం కులగణన సర్వే కొనసాగుతున్నట్లు ఎంపీడీఓ రఫిక్ అహ్మద్ తెలిపారు. ఈ సర్వేలో సచివాలయ సిబ్బంది, వలంటీర్లు ఇంటింటికీ తిరిగి సర్వే నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సర్వే సులభంగా అర్థమయ్యే అంశాలతో యాప్‌ను రూపొందించినట్లు చెప్పారు. సర్వేలో సమాచారం మాత్రమే సిబ్బందికి తెలపాలన్నారు. కులగణన సర్వేకు ప్రజలు సహకరించాలని కోరారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి


కంకణంపాడులో డ్రోన్ పనితీరును వివరిస్తున్న ఎంపీడీఓ సుకుమార్, ఏఓ రంగకృష్ణ


మాట్లాడుతున్న రాజ్యసభ ఎంపీ నాభం రెబియా

పీసీపల్లి: బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న కేంద్ర పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాజ్యసభ ఎంపీ నాభం రెబియా కోరారు. వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల పరిధిలోని మురుగమ్మి, నేరేడుపల్లిలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదవర్గాల అభివృద్ధే లక్ష్యంగా బీజేపీ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రతి ఒక్కరికీ గ్యాస్ కనెక్షన్, సొంతిల్లు అందించిన ఘనత బీజేపీ ప్రభుత్వానిదన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నల్లగంగుల సుబ్బరత్నమ్మ, రమేష్‌రెడ్డి, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కంకణంపాడులో..

వెలిగండ్ల: మండలంలోని కంకణంపాడు పంచాయతీలో ఎంపీడీఓ టి.సుకుమార్ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఏఓ ఎస్.రంగకృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి డిజిటల్ స్క్రీన్ ద్వారా వివరించారు. డ్రోన్ సహాయంతో పొలాలకు మందులు పిచికారీ చేయడంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.